# 'అద్భుత' జ్ఞాపకం

ము వెంకటరామిరెడ్డి



**"అమ్మా!** నాకు రెక్కలు కట్టుకుని ఎగరాలని ఉంది. సాయంత్రం వేళ పచ్చగడ్డిలో పడుకుని ఆకాశంలో మారే రంగుల్ని చూడాలని ఉంది. వర్షంలో తడవాలనుంది. పొలంలో జమ్మి చెట్టు కింద కూర్చుని చద్దన్నం తినాలని ఉంది. కానీ ఎలాగమ్మా?"

'అద్భుత' చివరిసారిగా రాసిన లేఖలోని వాక్యాలు శ్రీలక్ష్మి మనస్సుని సర్రున చీలుస్తున్నాయి. మర్చిపోదామని ప్రయత్నించేకొద్దీ మరింతగా తలపునకొచ్చి హృదయాన్ని పరపరా కోస్తున్నాయి.

"అక్కా! మళ్ళీ ఏడుపు మొదలెట్టావా? నిన్నా టేబుల్‌వైపు వెళ్ళొద్దని చెప్పా గదా! వెళ్ళి వరండాలో కూర్చో" తమ్ముడి మాటలు వినిపించి, కళ్ళు తుడుచుకుంది శ్రీలక్ష్మి.

అప్పుడే శ్రీధర్ బయట నుంచి వస్తూ "వేణూ, టిక్కెట్లు దొరికాయి" అన్నాడు.

"థాంక్ గాడ్. అయితే రాత్రికే వెళ్ళిపోదాం బావగారూ. ఇక్కడ నుంచి కదలకపోతే అక్క మనిషయ్యేలా లేదు" అన్నాడు వేణు.

"అవును' మాట పూర్తి కాకముందే శ్రీధర్ గొంతు వణికింది. కలుక్కుమన్న గుండెల్లోంచి కూతురు జ్ఞాపకం ఉప్పెనలా ఎగిసిపడి, కన్నీటి బొట్టు రూపంలో అతడి చెంపల మీద నుంచి

జారిపోయింది.

* * *

తాళం వేసి ఇంటినొదిలి వస్తుంటే జైల్లోంచి బయటకొచ్చినట్లే అనిపించింది శ్రీలక్ష్మికి.

"...నిజంగా ఇది జైలు కన్నా ఘోరం అమ్మా! అందులో మేమంతా యంత్రాలం. ఉదయం అయిదు గంటలకు మమ్మల్ని 'ఆన్' చేస్తారు. ఇక రాత్రి 11 గంటల దాకా రన్ అవుతూనే ఉంటాం. స్వేచ్ఛగా మాట్లాడుకోకూడదు. ఆనందంగా పరుగెత్తకూడదు. స్వచ్ఛంగా నవ్వకూడదు. నాకేమో కారిడార్‌లో నిలబడి పెద్దగా అరవాలని ఉంటుంది. ఫ్రెండ్స్‌తో సరదాగా పోట్లాడాలని ఉంటుంది. అమ్మమ్మ నేర్పిన అష్టపదుల్ని అందరికీ వినిపించేలా పాడాలని ఉంటుంది. కానీ ఎలాగమ్మా" అద్భుత తాలూకు జ్ఞాపకాలు శ్రీలక్ష్మితో దాగుడుమూతలాడుతున్నాయి. కాస్సేపటికోసారి శ్రీధర్, వేణులు పలకరిస్తూ ఆమెనీ లోకంలోకి తీసుకురావాలని ప్రయత్నిస్తూనే ఉన్నా ఫలించటంలేదు. సాధారణ స్థితికి రావాలని తను కూడా అనుకుంటున్నా అద్భుత జ్ఞాపకాల బ్లాక్ హోల్ నుంచి ఆమె బయట పడలేకపోతోంది.

"నను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లీ..." రైలు ఏదో స్టేషన్‌లో ఆగింది. ఓ బిచ్చగాడి పాట గాల్లో తేలి వచ్చి శ్రీలక్ష్మిని చల్లగా స్పృశించింది.

"అమ్మా! ఇన్నేళ్ళ తర్వాత నీ మీద అభాండం వేస్తున్నాననుకోకు. నిజం చెప్పు. నువ్వు కూడా మా చేత 'మమ్మీ' అని పిలిపించుకునేందుకే ఇష్టపడేదానివి కదూ! ఏముందమ్మా ఇంగ్లీషులో? అదే తెలుగు భాషలోనైతే ఎంత మాధుర్యం ఉంది? 'అమ్మ' అనే పదంలో ఎంత కమ్మదనం ఉంది! శ్రీకృష్ణ దేవరాయలు చెప్పినా వినకుండా ఎందుకమ్మా మన భాషనలా మనమే నిర్లక్ష్యం చేస్తున్నాం".

శ్రీలక్ష్మి గుండెల్లో చీకటి మరింత చిక్కబడుతోంది. ఊహల ఉలుల్తో చెక్కిన కొద్దీ అద్భుత జ్ఞాపకాలు బొమ్మ కడుతున్నాయి. వైజాగ్‌లోదిగి, బస్ స్టేషన్‌కు చేరుకున్నారు ముగ్గురూ. అక్కడే కొద్దిగా ఫ్రెషప్ అయి టిఫిన్ చేశారు. అతికష్టంమీద శ్రీలక్ష్మి ఒకే ఒక ఇడ్లీ తిన్నది.

బస్సెక్కి అక్కడికి అరవై కిలోమీటర్ల దూరంలో గల ఓ పల్లెటూరికి వెళ్ళారు. ఆటోలో ఏడు కిలోమీటర్లు ప్రయాణించి వేణు వాళ్ళింటికి చేరుకున్నారు.

వేణు భార్య మాధవి, వాళ్ళబ్బాయి చందు ఎదురొచ్చారు. మాధవిని చూడగానే శ్రీలక్ష్మి బావురుమంది. ఆమెను వాటేసుకుని భోరున ఏడ్చేసింది.

ఓ గంటన్నర తర్వాత కొద్దిగా కుదుటపడ్డ శ్రీలక్ష్మి ఇంట్లోంచి బయటికొచ్చింది. ఎదురుగా ఉన్న గార్డెన్‌లోకి వచ్చి నించుంది. రకరకాల పూల పరిమళం ఆమెను చుట్టుముట్టింది. దూరంగా కనిపించే కొండలమీంచి వచ్చేగాలి ఆమెను సేద దీరుస్తోంది. అప్పటికిగానీ ఆమె ఆ పరిసరాలను పరిశీలనగా గమనించలేదు.

చుట్టూ కొండలు, అక్కడినుంచి నేల నిండా పరుచుకున్న పచ్చదనం. దూరంగా ఇళ్ళు, పదెకరాల విస్తీర్ణంలో పూలతోటలు, వాటి మధ్య పడవ లాంటి కుటీరం. వెదురు బొంగులతో నిర్మించిన పర్ణశాల. అందులో వేణు, మాధవి, చందు. శ్రీలక్ష్మికి మరో లోకంలోకి వచ్చినట్లుంది. ఉరుకులూ పరుగుల పోటీ ప్రపంచంలోంచి తప్పించుకుని ప్రకృతి ఒడిలోకి చేరినట్లయింది.


"మనిషెందుకు సహజంగా పరిమళించలేక పోతున్నాడమ్మా" ఇంట్లో టీ.వి. స్టాండ్‌ని ప్లాస్టిక్ పూలతో అలంకరిస్తుండగా అద్భుత అడిగిన ప్రశ్న గుర్తొచ్చింది శ్రీలక్ష్మికి.

"నీ తలకాయ్.... తలతిక్క ప్రశ్నల కవిత్వాన్ని కట్టిపడేసి వెళ్ళి చదువుకో..." తను చెప్పిన సమాధానం.

ఎంత క్రూరమైన జవాబు! అప్పుడెందుకు గ్రహించలేకపోయాను. అద్భుత హృదయాన్ని?

అందుకే కాబోలు ఎప్పుడూ వేణునే

## మీ కలలను నిజం చేసుకోండి




పక్షుల్లా ఆకాశంలో ఎగరాలనే కోరిక, ఆకర్షణీయమైన కెరీర్, మంచి జీతం, గ్లామర్, పబ్లిసిటీ, సుఖ-సౌఖ్యాలతోపాటు ఉజ్వలమైన భవిష్యత్తు పొందాలంటే ఎయిర్‌హోస్టెస్‌గా కెరీర్‌ను ఎంచుకోవడం మంచిది. మీ కలలను నిజం చేసే అద్భుతమైన అవకాశాన్ని ఎయిర్ హోస్టెస్ అవడం ద్వారా నిజం చేసుకోండి.

**అర్హతలు:**

✷ కనీస విద్యార్హత ఇంటర్‌మీడియట్ పాసై ఉండాలి. వయస్సు 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. రాష్ట్రంలో నడిచే విమానాలకు ఇది వర్తిస్తుంది. అదే దేశం అంతటా తిరిగే విమానాల్లో ఎయిర్‌హోస్టెస్‌గా 18-35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతులకు ప్రాధాన్యం ఉంటుంది.

✷ ఎయిర్‌హోస్టెస్ కావాలనుకునే వారు ఆకర్షణీయంగా ఉండటంతోపాటు తెలివితేటలు కలిగి ఉండాలి. త్వరగా నిర్ణయాలు తీసుకోగలగాలి. గ్రాడ్యుయేషన్‌తోపాటు హిందీ, ఇంగ్లీష్, ఏదైనా ఒక విదేశీభాష (ఇంటర్నేషనల్ విమానాల్లో పనిచేసే వారికి) తెలిసి ఉండాలి.

ఎయిర్‌హోస్టెస్‌కు ప్రత్యేకించి శిక్షణా తరగతులను నిర్వహించే విమానసంస్థలు ఉన్నాయి. వీటి గురించిన పూర్తి సమాచారాన్ని ఆయా విమాన సంస్థల ద్వారా తెలుసుకోవచ్చు. ధైర్యం, తెలివితేటలు ఉన్న చురుకైన యువతులకు ఎయిర్‌హోస్టెస్‌గా ఉద్యోగం సంపాదించడం కష్టం కాదు. ❀



కలవరిస్తూండేది అద్భుత. తన దృష్టిలో మాత్రం తన తమ్ముడొక ఛాదస్తుడు. కాలంతో పోటీ పడలేని అసమర్థుడు. కాకపోతే తన కొడుకుని ఎక్కడో గిరిజన తండాల నడుమ ఓ ఆశ్రమ పాఠశాలలో చదివిస్తాడా? 'మాడా' ప్రాజెక్టు అధికారి హోదా ఉన్నవాడు... కొడుకుని ఏ రెసిడెన్షియల్ స్కూల్‌లోనో చేర్పిస్తే వాడి బతుకు బాగుపడుతుంది కదా!

"ఇవాళ కాంపిటేషన్ ఎలా వుంది? అనవసరంగా వాణ్ణి చెడగొడుతున్నావ్. పోనీ, నా దగ్గరుంచు. హైదరాబాద్‌లోనే మంచి స్కూల్లో వేద్దాం..." తనెన్నిసార్లు తమ్ముణ్ణి మందలించిందో!

అతనెప్పుడూ ఆమెతో వాదనకు దిగేవాడు కాదు. 'వాడికా చదువు చాలు' అని ఒకే మాటతో సరిపెట్టేవాడు.

"....అమ్మా, చందూకి అద్భుతమైన తెలివి తేటలున్నాయి. ఈవెన్ జి.కె.లో కూడా వాడు అప్‌డేట్‌గా వుంటాడు. రియల్లీ హి ఈజ్ ఏ వండర్ కిడ్!"

చందూని అద్భుత ఎందుకలా మెచ్చుకునేదో తనకంతుబట్టేది కాదు.

ప్రశాంత వాతావరణంలో ఆలోచన్ల దాడిలో ఆమె సతమతమయింది. హృదయం బరువెక్కింది. భరించలేని నీరసం ఆవరించి, కళ్ళు బైర్లు కమ్మి కుప్పకూలిపోయింది.

* * *

మెలకువ వచ్చేసరికి తను ఓ ఆసుపత్రిలో ఉన్నట్లు అర్థమయింది శ్రీలక్ష్మికి.

"డాక్టర్... డాక్టర్..." శ్రీధర్ అరుస్తున్నాడు.

"డాక్టర్... డాక్టర్... యూ మస్ట్ బీ ఏ డాక్టర్... డాక్టర్ అయితే డబ్బు సంపాదించవచ్చు. ఫారిన్ వెళ్ళొచ్చు. డాలర్లు తిని బతకవచ్చు. మా ఫ్రెండ్స్‌కి వాళ్ళ అమ్మా నాన్నలు రాసే లెటర్‌లలో సారాంశం ఇదేనమ్మా. ఎంసెట్‌లో సీటు రావాలంటే ఎన్ని వేల సమాధానాలు బట్టీపట్టాలో తెలుసా అమ్మా! అయినా సబ్జెక్టు అనేది సహజంగా మెదడులో ముద్రపడాలేగానీ, ఇలా మిలిట్రీ క్రమశిక్షణతో పట్టుబడుతుందా?"

అద్భుత లేఖలోని వాక్యాలు సెలైన్ బాటిల్‌లో నుంచి తనలోకి ప్రవహిస్తున్న ఫీలింగ్!

"అన్నీ నార్మల్‌గానే ఉన్నాయి. మనోవ్యాధికి ఏం మందివ్వను? వేణూ, ఆమెను మామూలు మనిషిని చేసే బాధ్యత నీదే. కూతురి జ్ఞాపకాలు మర్చిపోగల వాతావరణం కల్పించాలి. లేకుంటే...."

డాక్టర్ సలహా...

* * *

శ్రీధర్, శ్రీలక్ష్మి, వేణు, మాధవి, చందూలు అరకు వెళ్ళే రైలెక్కారు.

రైలు ప్రయాణం ముందుకు సాగేకొద్దీ శ్రీలక్ష్మి మొహంలో మార్పు కనిపించింది. కొండ మీద నుంచి కొండ మీదకి ఎగబాకుతూ అంతకంతకూ ఎత్తుకు చేరుకుంటున్న ప్రయాణం ఆమెకు ఓదార్పునిచ్చింది. రైలు కిటికీలోంచి కనిపిస్తున్న లోయలు, చెట్లు, అక్కడక్కడా పచ్చని పొలాలు కనువిందు చేస్తున్నాయి. ఆకాశం దగ్గరవుతున్నట్లు, మేఘాలు దిగివచ్చి ఆహ్వానం పలుకుతున్నట్లు... అద్భుత ఉత్తేజం ఆమె కళ్ళల్లో ప్రత్యక్షమయింది.

ఆ రాత్రి శ్రీలక్ష్మి ప్రశాంతంగా నిద్రపోయింది.


* * *

## తనూరాయ్ డిప్రెషన్!

'ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం', 'ఆనందం', 'మనసంతా నువ్వే' చిత్రాల్లో నటించిన తనూరాయ్ భారీ సొష్టవం లేకపోయినా మంచి యాక్టివ్ గర్ల్‌గా పేరు తెచ్చుకుంది. కానీ ఫిజికల్ బ్యూటీ లేని వారికి పెద్దగా అవకాశాలు రాని పరిశ్రమలో తనూరాయ్ నిలదొక్కుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం 'అవునా...' చిత్రంలో నటిస్తున్న తనూరాయ్ ఆ సినిమా హిట్ అయితే బాగుండునని ఆశాభావం వ్యక్తం చేసింది. తెలుగు మాట్లాడ్డం నేర్చుకున్నా తనూరాయ్‌కి అవకాశాలు రావడం లేదు.

## శరీరాన్ని అమ్ముకోను

అమీషాపటేల్‌కు బాలీవుడ్‌లో అవకాశాలు లేక టాలీవుడ్ వచ్చి చేరింది. హిందీ సినిమాల్లో అవకాశాలు రాకపోవడానికి కారణం ఏమిటి అని అడిగితే మిగతా హీరోయిన్లలాగా శరీరాన్ని అమ్ముకోకపోవడేనని ఠక్కున సమాధానం చెప్పింది. యాక్టింగ్‌ను అమ్ముకుంటాను తప్ప శరీరాన్ని అమ్ముకోవాల్సిన అవసరం లేదు అంటోంది. తెలుగు పరిశ్రమలో మితిమీరిన ఎక్స్‌పోజింగ్ లేకపోవడం తనకు సంతోషాన్ని కలిగిస్తోందని తెలుగు హీరోలు చాలా సాఫ్ట్‌గా ఉంటారని పొగిడేస్తూ టాలీవుడ్‌లో సెటిల్ అయ్యే ప్రయత్నం మొదలుపెట్టింది.



# ఆడవాళ్ళూ మీకు జోహార్లు కాని కోమల

## రోగం కుదిరింది

ఆ రోజుల్లో... అంటూ మన పెద్దవాళ్ళు చెప్తూ వుంటారు. ఆ రోజులు వేరు ఈ రోజులు వేరు అంటారు. అది నిజమే. ఇదివరకు భర్త దాష్టికానికి భార్యలు బలి అయిపొయ్యేవారు. ఆడది గడప దాటితే అన్నీ అనర్థాలే అనుకునేవారు. కొట్టినా, తిట్టినా, చంపినా భర్త పాదాల దగ్గరే పడివుండడం స్త్రీ ధర్మంగా పాటించేవారు. కాని ఈ రోజుల్లో బాధించే భర్తతో కలిసి బ్రతకటం కంటే పది ఇళ్ళల్లో పాచిపని చేసుకుని అయినా జీవించటం మంచిది అంటూ ఆత్మాభిమానంతో ఎదురు తిరుగుతున్నారు. ఇల్లు దాటితే ఎలాగ బ్రతుకుతామన్న భయం లేదా ఈ నాలుగ్గోడల మధ్య నుంచి యముడి లాంటి భర్త నుండి బయటపడితే ఎలాగోలాగ బ్రతగ్గలం అన్న ధీమాతో బయటికి వస్తున్నారు. ఈ మార్పు రావలసిన తరుణం కూడా ఇదే. ఈ క్రింది సంఘటన చూడండి.

ఈ సంఘటన గచ్చిబౌలి ప్రాంతంలో 17.4.2003న జరిగింది. కొండాపూర్ ప్రాంతానికి చెందిన గంటి కృష్ణ (35)కి, వికారాబాద్‌కి చెందిన కృష్ణమ్మతో నెల కిందట వివాహం జరిగింది. కడు తాగుడుకు అలవాటుపడిన కృష్ణ నిత్యం కూలి చేసి వచ్చిన డబ్బుని తాగడానికి ఖర్చు పెట్టేవాడని పోలీసులు తెలిపారు. కాగా కృష్ణ రోజూ తాగి వచ్చి కృష్ణమ్మను సూటిపోటి మాటలతో చిత్రహింసలకి గురిచేసేవాడు. భర్త వేధింపులు భరించలేక కృష్ణమ్మ ఇంటి నుండి వెళ్ళిపోయింది. ఈ కృష్ణకి ఈ కృష్ణమ్మ మూడవ పెళ్ళి భార్య. మొదటి ఇద్దరు భార్యలు కృష్ణ పెట్టిన చిత్రహింసలు భరించలేక చచ్చిపోయారు. కృష్ణమ్మ తన భర్త హింసల వల్ల తనకి అదే గతి పడుతుంది అనుకుని ఇల్లు వదిలి చక్కా పోయింది. ఈ తాగుబోతు వెధవతో



చిత్రహింసలు భరించేకంటే, బయటికి పోయి హాయిగా బతుకుతాను అనుకుందేమో... ఏదైనా గానీండి మహా చక్కని పని చేసింది. ఆడది అనగానే వంట ఇల్లు, భర్త, ఆ నాలుగ్గోడలే కాదు, బయట చాలా పెద్ద ప్రపంచం వుందని కృష్ణమ్మ తెలుసుకోవటం చాలా హర్షించదగ్గ విషయం కాదూ! తాగుబోతు కృష్ణకి రోగం కుదిరింది.

వాళ్ళంతా కొండల మధ్య ప్రశాంత వాతావరణంలో వున్న ఓ ప్రాంతానికి చేరుకున్నారు. అది వేణు వాళ్ళింటికి దగ్గరగానే ఉంది.

"అక్షర దేవాలయం" అని రాసి వున్న పెద్ద బోర్డు చూసి 'ఇదేమిటి?' అని అడిగింది శ్రీలక్ష్మి.

"ఇదే చందూ వాళ్ళ స్కూలు" వేణు చెప్పాడు.

"ఇది స్కూలా?" లోపల రెండు వరసల్లో ఉన్న గుడిసెల్ని చూస్తూ ఆశ్చర్యంగా అడిగింది శ్రీలక్ష్మి.

"అవునక్కా! ఇదో అద్భుత విద్యాలయం. చాలామందికి ఇక్కడ ఇది ఉన్నట్లు తెలియదు. ఈ చుట్టుపక్కల గిరిజన తండాల పిల్లలందరూ ఇక్కడే చదువుకుంటారు. రామయ్య, సుశీల అనే దంపతులు పదిహేనేళ్ళ క్రితం ఈ స్కూలుని స్థాపించారు. ఎవరైనా ఇస్తే తప్ప పైసా ఫీజు అడగరు" వేణు వివరించాడు.

శ్రీలక్ష్మిలో ఆసక్తి పెరిగింది.

కొంచెం ముందుకెళ్ళగానే కొంతమంది పిల్లలు కనిపించారు. వాళ్ళంతా దీక్షగా ఏదో చేస్తున్నారు.

శ్రీలక్ష్మి వడివడిగా నడుస్తూ పిల్లల దగ్గరకెళ్ళింది.

బండెడు బంకమట్టి అక్కడ పోసి వుంది. పక్కనే నీళ్ళ గాబులు వున్నాయి. లోటాలతో నీళ్ళు తెచ్చుకుని పిల్లలు మట్టిని తడుపుతున్నారు. తడిసిన మట్టితో రకరకాల ఆకృతులకు ప్రాణం పోస్తున్నారు. ఓ గిరిజన బాలిక ఆ మట్టితో మనిషి బొమ్మను చేస్తోంది. శ్రీలక్ష్మి ఆసక్తిగా ఆ పాపనే గమనించసాగింది. క్రమేపీ ఆ బొమ్మ ఓ స్త్రీ రూపాన్ని సంతరించుకుంది. ఆమె ఒడిలో మరో చిన్న బొమ్మ నించుంది. మళ్ళీ చేతుల్తో మట్టిని అద్దుతూ తుది రూపాన్నిచ్చింది. చివరికి ఓ మాతృమూర్తి తన బిడ్డకు స్థన్యమిస్తున్న అపురూప దృశ్యం సాక్షాత్కరించింది.

శ్రీలక్ష్మి పులకరించి పోయింది. గబగబా వెళ్ళి గిరిజన బాలికను ముద్దుపెట్టుకుంది.

"పిల్లలూ... మీ మీ బొమ్మల్ని పట్రండి" అనుభవంతో పండిపోయినట్లున్న ఓ తెల్లటి వృద్ధుడు ఆదేశించగానే పిల్లలంతా గబగబా చేతులు కడిగేసుకున్నారు. తమ బొమ్మల్ని ఎత్తుకుని బిలబిలమంటూ ఆయన దగ్గరికి పరుగెత్తారు.

శ్రీధర్, వేణు, మాధవి తన వెంట ఉన్నారో లేదో కూడా చూసుకోకుండా శ్రీలక్ష్మి పిల్లల వెనకే వెళ్ళింది.

ఆ పెద్దాయన బొమ్మలన్నింటినీ వరుసగా పెట్టాడు. అదో చిత్ర కళా ప్రదర్శనలా అనిపించింది శ్రీలక్ష్మికి.

"నమస్తే గురువుగారూ" వేణు అక్కడికి చేరుకున్నాడు.

"నమస్తే వేణుగారూ! ఏమిటిలా వచ్చారు" ప్రశ్నించారు పెద్దాయన.

"ఆమె మా అక్క శ్రీలక్ష్మి. ఈయన బావగారు శ్రీధర్. హైదరాబాదు నుంచి వచ్చారు. మీ విద్యాలయం చూడాలని" అంటూ "నేను చెబితినే రామయ్యగారని ఈయనే" అని పరిచయాలు కానిచ్చాడు వేణు.

"సంతోషం... సంతోషం... రండి, ఇలా కూర్చోండి" అంటూ ఆహ్వానించారాయన.

"నాలుగు దశాబ్దాలుగా నేను కన్న కలకు ప్రతిరూపం ఈ అక్షర దేవాలయం. ఇక్కడంతా సహజమైన, స్వచ్ఛమైన వాతావరణమే ఉంటుంది. ఎక్కడా మనిషి తాలూకు కృత్రిమత్వం వుండదు. పిల్లల్లోని సహజసిద్ధమైన, సృజనశీల శక్తుల్ని బయటకు తీయటమే మా లక్ష్యం. ఇక్కడ ర్యాంకుల కోసం ఆరాటం ఉండదు. విదేశాలకువెళ్ళాలన్న తాపత్రయం వుండదు.ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్న కలలుండవు. పువ్వుల్లాంటి పిల్లలు వికసించకుండా ఉక్కుపాదం మోపటానికి మనమెవరం? వాళ్ళ

మానాన వాళ్ళని వదిలెయ్యాలి. చదువనేది బలవంతంగా అంటగట్టే గుదిబండ కాకూడదు. వారి దైనందిన జీవితంలో ఒక అంశంగా మొదలై అని క్రమంగా పెరిగి పెద్దదవ్వాలి. ఆ క్రమంలో వారు స్వేచ్ఛగా రెక్కలు విప్పుకుంటారు. వాళ్ళంతట వాళ్ళే ఆసక్తిగా అన్ని విషయాలపైనా దృష్టి పెడతారు. ఈ సూత్రాన్ని నూరు శాతం మేమిక్కడ అమలు చేస్తున్నాం. కాబట్టే ఈ పిల్లలు స్వయంకాంతులు వెదజల్లుతున్నారు. ఆరో తరగతి నుంచే దినపత్రికల్ని సైతం ఆసాంతం చదివే అలవాటుని సొంతం చేసుకుంటున్నారు. ఇక పాఠ్య పుస్తకాలనేవి నీరికి పెద్ద లెక్క కాదు..."

ఆయన వాళ్ళని పాఠశాలంతా తిప్పి చూపించాడు. చెట్ల కిందే చదువులు, నిబంధనల్లేని సమయ పాలన, అరమరికల్లేని కలుపుగోలు జీవనశైలి, శ్రమదానంతో కూరగాయ తోటల పెంపకం, ఒద్దికగా పూలతోటల సాగు, ఆటలాడుకునేందుకు విశాలమైన మైదానం, నిత్యం సాంస్కృతిక కార్యక్రమాల సందడి, పెయింటింగ్ శిక్షణకో హాలు...

శ్రీలక్ష్మి ఇంకా నమ్మలేకపోతోంది.

"అలాగని మా పిల్లలు చదువుల్లో దద్దమ్మలనుకోవద్దు. మీరు పేపర్‌లో చదివే వుంటారు. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో గిరిజన బాలుడికి ఫస్ట్ ర్యాంకు వచ్చిన విషయాన్ని ఆ కుర్రాడు ఎనిమిదో తరగతి దాకా చదివింది ఇక్కడే. అలాగే ఏడో తరగతిలో మొదటి మూడు ర్యాంకులూ మా ఆలయానికే వచ్చాయి. కాకుంటే

## పడగవిప్పిన ఫ్యాక్షనిజం

ఒకనాడు రాయలేలిన రతనాల సీమ కడప
ఈనాడు పాశవిక ఫ్యాక్షనిజాలకు గడప!
మానవత్వానికి మాయని మచ్చ ఈ ఫ్యాక్షనిజం
చరిత్ర మనల్ని క్షమించదు ముమ్మాటికీ నిజం!
రాజకీయ రాబందుల రెక్కల చప్పుళ్ళ
చర్వితచర్వణం
రక్తసిక్తం చేస్తుంది రాయలసీమ చరిత్ర
సమస్తం!
పెట్రేగిపోతున్న ఉగ్రవాదాలు, మాఫియా
ముఠాలు
కఠోర కర్కశ కసాయి దాదాగిరులు,
మానవరక్తం రుచిమరిగిన బెబ్బులి క్రీనీడలు!
వేట కొడవళ్ళతో వికటాట్టహాసం
ఆటవిక అనాగరిక స్వైరవిహారం!
శిఖరాగ్రంపై చిందులేస్తున్న మూర్ఖత్వం
చరిత్రపుటల్లో చోటు చేసుకుంటున్న
మూఢత్వం
అగాధపుటంచులపై నర్తించే అహంకారం!
కాకలుతీరిన కసాయి క్రోధోన్మాదం
సిగ్గు చీర విడిచి నగ్నంగా నర్తించే నిర్లజ్జత్వం!
చేవచచ్చిన రాజకీయ చైతన్యం సమస్తం
చేతగానితనానికి చేయూతనిచ్చే సామర్థ్యం!
ఫ్యాక్షనిజం కబంధ హస్తాల్లో చిక్కుకున్న
సోదరా!
చైతన్యం స్పందించకున్న ప్రగతి మనకు
లేదురా!!

**- వల్లమేటి సుందరరామయ్య**

మేం ఎడ్వర్టయిజ్‌మెంట్లు వేయించుకోం. టీ.వి.ల్లో గొప్పలు చెప్పుకోం."

రామయ్యగారి మాటలు శ్లోకాల్లా ఉన్నాయి.

"ఇంగ్లీషు కూడా నేర్పుతాం. కాకుంటే తెలుగు తర్వాతే. 26 అక్షరాలున్న ఆంగ్ల భాష అభ్యాసం అదేమంత బ్రహ్మ విద్య కాదమ్మా. మాతృభాషను, కన్న తల్లిదండ్రుల్ని కాదని, ఉన్న ఒక్కగానొక్క కొడుకు అమెరికాకు సేవలు చెయ్యటానికి వెళ్ళినందుకే నా గుండెల్లో బాంబులు పేలాయమ్మా. ఆ ఆలోచన్ల అగ్నిలోంచి పుట్టిందే ఈ అక్షర విద్యాలయం. పట్టణాల్లో ఈ తరహా పాఠశాల పెడితే మమ్మల్ని పిచ్చివాళ్ళనుకునే ప్రమాదముంది. అందుకే ఇలా కొండల మధ్యకి, కల్మషం లేని మనుషుల మధ్యకీ వచ్చి ఈ సరస్వతీ సేవలో పునీతమవుతున్నాం...." శ్రీలక్ష్మి అడిగిన ప్రశ్నకు ఆయన ఆర్ద్రమైన సమాధానమిచ్చారు.

శ్రీలక్ష్మిలో కొత్త ఉత్తేజం, గుండెలమీది కొండలు బద్దలైన భావం. మనసు తేలికైంది.

* * *

"వేణూ! రాకేష్‌ను కూడా నీ దగ్గరికే పంపిస్తాం. చందూతో పాటు రామయ్యగారి స్కూలుకి పంపించు. వీలైనంత త్వరగా మీ బావగారు ఈ ప్రాంతానికి బదిలీ చేయించుకుంటారు.

అప్పుడు నేను కూడా ఆ స్కూల్‌లో టీచరుగా చేరుతాను" హైదరాబాదు బయలుదేరబోతూ ఉల్లాసంగా ఆ మాటలంటున్న అక్క వైపు ఆశ్చర్యంగా చూశాడు వేణు.

"... అమ్మా, మీరు నాపై ఎన్ని ఆశలు పెట్టుకున్నారో నాకు తెలుసు. కానీ నా సామర్థ్యమేమిటో నాకూ తెలుసు. నాకు ఖచ్చితంగా మెడిసిన్ సీటు రాదు. అప్పుడు డీలాపడే మీ మొహాల్ని నేను చూడలేను. అందుకే ఈ అఘాయిత్యానికి పాల్పడుతున్నా. అమ్మా! చివరిగా ఓ కోరిక. తమ్ముడు రాకేష్‌నైనా ఆ హాస్టలు నుంచి బయటికి తీసుకురండి. ప్రశాంతమైన వాతావరణంలో ప్రకృతి ఒడిలో పరవశించే బడిలో చేర్పండి...."

కనీసం 'అద్భుత' చివరి కోరికనైనా తీర్చబోతున్నందుకు భారమైన నిట్టూర్పు విడుస్తూ రైలు బోగీలోని సీట్‌లో శ్రీధర్ భుజంమీద తలవాల్చింది శ్రీలక్ష్మి. ❋

